ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/46/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 11.06.2025 (బుధవారం) నుండి 15.06.2025 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 28 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో (ఈరోజు మధ్యాహ్నం 0100 గంటల నుండి 12.06.2025 ఉదయం 0830 గంటల వరకు) కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు తరువాత మూడు రోజులలో (12.06.2025 ఉదయం 0830 గంటల నుండి 15.06.2025 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 26 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

మొదటి రోజు: భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే సూచనలున్నాయి.

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

రెండవ రోజు: భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.) వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ముడవ రోజు: భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే సూచనలున్నాయి.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**నాల్గవ రోజు:** ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**ఐదోవ రోజు:** ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోకి మే 26వ తేదీన ప్రవేశించి మే 28వ తేదీన రాష్ట్రమంతటా విస్తరించాయి.
- నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోకి 15 రోజుల ముందుగా వచ్చినప్పటికీ రైతులు వర్షాధార పంటలైన ప్రత్తి, సోయాచిక్కుడు, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర మొదలగు పంటలను సాధారణ విత్తే సమయంలోనే అంటే జూన్ 15వ తేదీ నుండి నేల 15-20 సెం.మీ. లోతు తడిచిన తరువాతనే పంటలను విత్తుకోవాలి.
- జూన్ మాసంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలున్నందున (108 శాతం) రైతులు అదిక వర్షపు నీటిని పొలం నుండి బయటకు తీసివేయడానికి మురుగు కాలువలను ఏర్పరచుకోవాలి.
- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.
- వేరుశనగ, సోయాచిక్కుడు, జొన్న, పెసర, కంది మరియు మినుము పంటలను విత్తుకునే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి.
- ఇప్పటివరకే ప్రత్తి విత్తుకొన్న రైతులు విత్తిన 7-10 రోజులలోపు మొలకరాని స్థానంలో మరల విత్తనం విత్తుకోవాలి.
- వర్ష సూచనలున్నందున తాత్కాలికంగా పురుగు మందుల పిచికారి చేయడం వాయిదా వేసుకోవాలి.
- వరి తరువాత వరి సాగు చేసే రైతులు పచ్చిరొట్ట పైరును (జనుము, జీలుగ, పెసర, పిల్లి పెసర, ఉలవలు మొదలైన) విత్తుకోవడానికి అనుకూల సమయం.

### వరి

- నీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు దీర్ఘకాలిక (140 రోజుల మరియు ఎక్కువ) వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- రైతులు మధ్యకాలిక (130-135 రోజుల) లేదా స్వల్పకాలిక (120-125 రోజుల) వరి రకాల నారుమళ్ళు జూన్ 20వ తేదీ తరువాత పోసుకోవచ్చును.

### ప్రత్తి

- ప్రత్తి పంటను జులై 20వ తేదీ వరకు దిగుబడిలో ఎటువంటి తరుగుదల లేకుండా సాగు చేసుకోవచ్చు.
- ప్రత్తి వర్షాదార పంట కావున, రైతులు వారికి అనుకూలమైన బిటి రకాలను బోదెలు మరియు కాలువల పద్దతిలో విత్తుకోవాలి.
- ఎక్కువ వర్షాలు పడినప్పుడు కూడా కాలువల ద్వారా నీటిని తీసివేయుటకు అనుకూలం.

## మొక్కజొన్న

- మొక్కజొన్న పంటను జులై 15వ తేదీ వరకు మధ్య మరియు దీర్ఘకాలిక (90-100 రోజులు మరియు 100-120 రోజులు) రకాలను దిగుబడిలో ఎటువంటి తరుగుదల లేకుండా విత్తుకొనుటకు అనుకూల సమయం.
- మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని మరియు ప్రత్యుత్పత్తి దశలో నీటి ఎద్దడిని తట్టుకోలేదు కాబట్టి పంటను బోదెలు మరియు కాలువల పద్ధతిలో సాగు చేసుకోవలెను.

## జొన్న

- జొన్న పంటను జూన్ 30వ తేదీ వరకు విత్తుకోవచ్చును.
- జొన్నని ఎకపంటగా లేదా కందితో అంతర పంటగా సాగు చేసుకోవచ్చు.

## ఆముదం

- ఆముదం పంటను జులై రెండవ పక్షం వరకు విత్తుకోవచ్చును.

## కంది

- కంది పంటను జులై 15వ తేదీ వరకు దిగుబడిలో ఎటువంటి తరుగుదల లేకుండా సాగు చేసుకోవచ్చు.
- కందిని ఎకపంటగా లేదా ప్రత్తి, మొక్కజొన్న, జొన్న, సోయాచిక్కుడు, పెసలు మరియు మినుములతో అంతర పంటగా సాగు చేసుకోవచ్చు.
- కంది పంటను విత్తే ముందు విత్తనాని 2.5గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. థైరామ్ మరియు 10గ్రా. ట్రైకోడేర్మా విరిడె మందుతో కిలో విత్తనానికి కలిపి విత్తుకున్నట్లయితే విత్తనం లేదా భూమి ద్వారా సంక్రమించే శిలీంద్రాల నుండి పంటను కాపాడవచ్చు.

## పెసర మరియు మినుము

- పెసర మరియు మినుము పంటను జులై 15వ తేదీ వరకు విత్తుకోవచ్చును.
- పెసర మరియు మినుమును ఎకపంటగా లేదా ప్రత్తి మరియు కందితో అంతర పంటగా సాగు చేసుకోవచ్చు.
- వరి సాగు చేసే పొలాల్లో, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాలలో పెసరను పైరుగా లేనిచో పచ్చి రొట్టగా విత్తుకోవాలి.

## సోయాచిక్కుడు

- సోయాచిక్కుడు పంటను జులై మొదటి వారం వరకు విత్తుకొనుటకు అనుకూల సమయం.
- నీటి వసతి గల తేలికపాటి నేలలు కూడా సోయాచిక్కుడు సాగుకు అనుకూలం.
- ఎత్తు మడులు మరియు కాలువల (Broad Bed and Furrow – BBF) పద్ధతిలో విత్తుకున్నట్లయితే విత్తన మోతాదు తగ్గటంతోపాటు సరైన సాంద్రతలో మొక్కలు ఉండి, సాగు ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు వస్తాయి.

- ఈ పద్దతిలో భూమిలో ఎకువ తేమ నిలువ ఉండి పంట నీటి యద్దడిని తట్టుకుంటుంది. అదేవిధంగా ఎక్కువ నీటిని పొలం నుండి తీసివేయటానికి కాలువలు ఉపయోగపడతాయి.

**చెరకు**

- తోట వయస్సు నాలుగు నెలలప్పుడు (జూన్ – జులై మాసాల్లో) మొక్కల వరుసల మొదళ్ళకు ఎత్తుగా మట్టిని ఎగదోయాలి.  దీని వలన అధిక వర్షాలు మరియు తుఫాను గాలులకు పంట పడిపోకుండా కాపాడుకోవచ్చు.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Unit (ACRU),

Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXVI/46/2025

# WEATHER BASED AGROMET ADVISORIES
# FOR TELANGANA STATE

FROM DATE: 11.06.2025 (Wednesday) TO 15.06.2025 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, heavy rains occurred at isolated places and light to moderate rains occurred at few places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 27°C to 40°C and 20°C to 28°C respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at few places over different parts of the state during next two days (i.e., from 1300 hrs of 10.06.2025 to 0830 hrs of 12.06.2025) and light to moderate rains or thunder showers very likely to occur at many places over different parts of the state during later three days (i.e., from 0830 hrs of 12.06.2025 to 0830 hrs of 15.06.2025). The maximum and minimum temperatures are likely to range between 33°C to 40°C and 24°C to 31°C respectively.

**Warning:**

**Day 1:** Heavy Rain very likely to occur at isolated places in Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana. Thunderstorm accompanied with Lightning very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sirisilla, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana. Gusty winds (40-50 kmph) very likely to occur at isolated places in ALL districts of Telangana.

**Day 2:** Heavy Rain very likely to occur at isolated places in Jayashankar Bhupalpally, Mulugu, Vikarabad, Mahabubnagar, Wanaparthy, Jogulamba Gadwal districts of Telangana. Thunderstorm accompanied with Lightning and Gusty winds (40-50 kmph) very likely to occur at isolated places in ALL districts of Telangana.

**Day 3:** Heavy Rain very likely to occur at isolated places in Vikarabad, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana. Thunderstorm accompanied with Lightning and Gusty winds (40-50 kmph) very likely to occur at isolated places in ALL districts of Telangana.

**Day 4:** Thunderstorm accompanied with Lightning and Gusty winds (40-50 kmph) very likely to occur at isolated places in ALL districts of Telangana.

**Day 5:** Thunderstorm accompanied with Lightning and Gusty winds (40-50 kmph) very likely to occur at isolated places in ALL districts of Telangana.

## Weather based Agro Advisories

- Southwest monsoon has entered some parts over Telangana state on 26th May 2025 and covered entire Telangana on 28th May, 2025.
- Even though monsoon entered 15 days early into the state farmers are advised to go for sowing of rainfed crops (Cotton, Soybean, Maize, Jowar, Redgram, Greengram, Cotton etc.,) in normal sowing window i.e., June 15th onwards, after the soil wet up to top 15-20 cm depth.
- Provide proper drainage channels in ID crops to remove the excess water from the field as the June month rainfall forecast is above normal with 108%.
- Farmers are advised to procure and keep ready the seed, fertilizers and pesticides for timely sowing of rainfed crops.
- Treat the seeds of Groundnut, Soybean, Jowar, Greengram, Redgram and Blackgram before sowing.

- Farmers who have already sown cotton crop are advised to go for gap filling within 7-10 days after sowing.
- Rice followed by rice cropping system farmers are advised to go for sowing of *in-situe* green manure crops (Dhaincha, Sunhemp, Greengram, Pillipesara, Horsegram etc.,).

**Rice**

- Under assured irrigation farmers are advised to raise rice nurseries of long duration (140 days and above) varieties.
- Farmers are advised to raise rice nurseries of medium duration (130-135 days) or short duration (120-125 days) varieties from June 20$^{th}$ onwards.

**Cotton**

- Optimum sowing window is up to July 20$^{th}$ without any yield reduction
- Sow the crop on ridge and furrow method to conserve the moisture by selecting suitable BT varieties.
- This method also helps to remove the excess water from the fields.

**Maize**

- Optimum sowing window is up to July 15$^{th}$ with medium and long duration varieties (90-100 days and 100-120 days) without any yield reduction.
- Sow the crop in ridge and furrow method to with stand excess moisture stress during the vegetative stage and less moisture stress at tasseling and silking stage.

**Sorghum**

- Optimum sowing window is up to June 30$^{th}$.
- Crop can be sown either as sole crop or as intercrop with Redgram.

**Castor**

- Optimum sowing window is up to July 15$^{th}$.

**Redgram**

- Optimum sowing window is up to July 15$^{th}$ without any yield reduction.
- Crop can be sown either as sole crop or as intercrop with Cotton, Maize, Jowar, Soybean, Greengram and Blackgram.
- Seed should be treated with Captan @ 2.5g or Thiram @ 3g + Trichoderma Viride @ 10g per kg seed to protect the crop from seed or soil borne fungi.

**Greengram and Blackgram**

- Optimum sowing window is up to July 15$^{th}$.
- Crop can be sown either as sole crop or intercrop with Cotton and Redgram.
- Take the Greengram as catch crop to preceding rice in areas where the release of water is delayed.

**Soybean**

- Optimum sowing window is up to July 1$^{st}$ week without any yield reduction.
- Light soils with assured irrigation are also suitable for soybean cultivation.
- Use Broad Bed Furrow (BBF) method of sowing to reduce seed rate, cost of sowing, with uniform

germination and finally to get higher yields.

- By this method the crop can with stand moisture stress and at the same time furrows are useful to remove excess water from the fields.

**Sugarcane**

- In four months old crop (June – July) earthing up should be carried out. This will protect the crop from lodging due to heavy rains and stormy/gusty winds.

Principal Scientist (Agro) & Head